వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 26 జూన్ 2023

## మహిళపై హత్యాయత్నం

మదనపల్లెక్రైం,జూన్ 25 ప్రభాతవార్త :



మదనపల్లెలో ఆస్థి వివాదాల కారణంగా జరిగిన ఘర్షణలో మహిళపై హత్యాయత్నంకు పాల్పడిన సంఘ టన ఆదివారం చోటు చేసు కొంది. బాధితుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. మదనపల్లె రూరల్ మండలం వేంపల్లి పంచాయి తీకి చెందిన లేట్ దినకర్‌బాబు భార్య బి.రాణి(30) కూలిపనులు చేసుకుని జీవనం సాగిస్తోంది. ఈమె భర్త ద్వారా సంక్రమించిన ఆస్థికి చిన్నమామ శంకర్‌తో గొడవలు జరిగేవి. ఈ క్రమంలో ఆదివారం ఉదయం ఇరువర్గాల మద్య ఘర్షణ చోటుచేసుకొంది. దీంతో ఆగ్రహించిన శంకర్ కొడవలితో రాణిపై విచక్షణ రహితంగా దాడిచేఇస హత్యాయత్నంకు పాల్పడ్డాడు. అడ్డుకొన్న మరోమామ సుబ్రమణ్యంపై కూడా దాడిచేశాడు. గాయపడిన ఇరువురిని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. తాలూకా సిఐ సత్యనారాయణ ఆదేశాల మేరకు ఎస్ఐ వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జనరంజకంగా జగన్‌పాలన : శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి జూన్ 25, ప్రభాతవార్త



జనరంజకంగా,ఆదర్శంగా,పారదర్శకంగా జగన్ పాలన సాగుతోందని వైఎస్ ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి రూరల్ మం డలం శిబ్యాల గ్రామంలో రెండవ రోజు జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం లో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఉదయం 6 గంటలకే కార్యక్రమాన్ని ప్రారంభించారు. నారవ పల్లె, బలిజ పల్లె, శిద్దారెడ్డిగారి పల్లె హరిజన వాడ, శిద్దారెడ్డిగారిపల్లె కొత్తపల్లె, అనుమపల్లె, గువ్వల హరిజన వాడ, పెద్దిరెడ్డి గారిపల్లె, పోల్ రెడ్డిగారిపల్లె, కొత్త వడ్డెపల్లెలలో గడప గడపకు శ్రీకాంత్ రెడ్డి పర్యటించారు. ప్రజా సమస్యలపై ఆరా తీసి వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించారు. మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, జెడ్ పి టిసి వెంకటేశ్వర రెడ్డి,డా సత్యనారాయణ రెడ్డి, మండల బిసినేత పల్లపు రమేష్, ఏపి ఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, మదనపల్లె పరిశీలకులు హబీబుల్లా ఖాన్, సర్పంచ్ బండి నాగమణి, ఎంపిటిసి బోరెడ్డి నాగసుబ్బమ్మ, నారా యణరెడ్డి, ఎంపిడిఓ మల్ రెడ్డి, తహశీల్దార్ ప్రేమ్‌కుమార్, వెంక ట్రామిరెడ్డి, రఘునాథ రెడ్డి, బిసి సెల్ విజయభాస్కర్, సీఎల్ నరసింహులు, నాగేశ్వరరావు, శంకరయ్య, మాజీ సర్పంచ్ హరి, శ్యామత్, నాగరాజు, రాచయ్య, రాజేశ్వర, సాయిరామ్, హరినాధ రెడ్డి రాజగోపాల్ రెడ్డి, లక్ష్మరెడ్డి, జనార్ధన రెడ్డి, అమరనాథ రెడ్డి,యర్రపురెడ్డి సహదేవ రెడ్డి, రెడ్డెయ్య, శివ, పోల్‌రెడ్డి సహ దేవ రెడ్డి, దివాన్, తిరుపాల్‌నాయుడు, వెంకట్రామిరెడ్డి, వెంకట స్వామి మస్తాన్, రామ్‌మోహన్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వంద నగరవనాలు అభివృద్ధి చేస్తాం

- రూ.300 కోట్లతో పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తాం
- రాష్ట్ర ఫారెస్ట్ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ మధుసూదన్‌రెడ్డి



బి.కొత్తకోట, జూన్ 25, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా అడవుల అభివృద్ధితో పాటు పర్యాటక రంగం అభివృద్ధికి వంద నగర వనాలు అభివృద్ధి చేస్తామని రూ.300 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన బి.కొత్తకోట మండల పరిధిలోని హార్సిలీహిల్స్ సందర్శించారు. ఈ సందర్భంగా హార్సిలీహిల్స్‌లోని ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ స్థానిక సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. నేడు సమాజంలో అడవిలోకి వెళ్లాలంటే ప్రజలు భయపడతారని ఈ భయం పోగొట్టడానికి ఫ్రెండ్లీ పీపుల్స్ అనే నినాదంతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. హిల్స్‌లో ఫారెస్ట్ గెస్ట్‌హౌస్ వెనక భాగాన గల పురాతన భవనాలను ఆధునికీకరించడంతో పాటు కొత్త భవనాల నిర్మాణానికి కృషి చేస్తూ సమీప ప్రాంతాల్లో అనేక రకాల పూల మొక్కలు, కొత్త రకాల మొక్కలు నాటి రాష్ట్రంలోని అరకు అందాలు తరహాలో టెంట్లు నిర్మాణాలు చేపట్టి తద్వారా మరింత అభివృద్ధికి దోహదపడేటట్లు చూస్తామన్నారు. మానస సరోవరం నుంచి ఫారెస్ట్ హౌస్ వరకు మహా గని పేరుతో నందనవనాల ఏర్పాటులో భాగంగా దారి పొడవునా పర్యాటకుల సౌకర్యం, ఉద్యాన వనాలు, నందన వనాలు, దారి పొడవునా బెంచ్‌లు ఏర్పాటు చేసి మానస సరోవరంలో వంతెన నిర్మా ణాల కోసం కోటి రూపాయల ఫారెస్ట్ రిజర్వ్ ఫండ్‌తో చేపడతామన్నారు. హిల్స్‌లో ప్రస్తుతం ఉన్న సౌకర్యాలను మరింత ఆధునీకరించి రాష్టంతో పాటు దేశ స్థాయిలో పర్యాటకులను ఆకర్షించే విధంగా సౌకర్యాలు మెరుగు పరచనున్నట్లు తెలిపారు.

### రూ.5కోట్లతో నగర వనాల శ్రీకారం

రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించిందని ఇందులో భాగంగా రాష్ట్రంలోని ప్రధాన నగర వనాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. మదనపల్లి పట్టణ సమీపంలోని గుట్టలో 2 నుంచి రూ.5కోట్ల వరకు ఖర్చుతో నగరవనాల ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ నగర వనాలలో సుందర ఉద్యానవనాలు, జూపార్కులు, పిల్లలకు అడ్వెంచర్ యాక్టివిటీస్, ట్రిక్కింగ్, జిమ్, యోగా, వాకింగ్, జాగింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నగరవనంలో ఈపై కార్యక్రమాల ద్వారా వృద్దులకు వాకింగ్, పిల్లలకు ఆహ్లాదకరవమైన వాతావరణంలో పలు రకాల ఆటల పరికరాలు ఇందులో అవుట్ డోర్ థియేటర్ సౌకర్యం ఏర్పాటు చేసి అందులో బర్త్‌డేతో పాటు పలురకాల ఫంక్షన్ల నిర్వహణకు తగ్గ నేచర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు., ఇందులో పర్యాటకులకు అందుబాటులో రెస్టారెంట్‌లో పలు రకాల ఆహార పదార్థాలు ఉంటాయన్నారు. ఈ నగర వనాల ఏర్పాటులో డోనర్స్ సహకారం తీసుకొని వారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఇందు లో అటవీ ఉత్పత్తులు, కర్రలు, ఇసుక, ఇటుకలతో తయారు చేసి ప్లాస్టిక్ వస్తువుల నిరోధానికి అడ్డుకట్ట వేస్తామన్నారు. నగర వనాల నిర్మానానికి రాష్ట్రంలోని తిరుపతి, చిత్తూరులో రెండేసి, పలమనేరు, కోడూరు, రాయచోటిలో ఒక్కొక్కటి నిర్మించి ఇందులో ఆధునిక పద్ధతిలో ఉద్యాన వనాలు, నందన వనాలు, పిల్లల ఆట పరికరాలు, యువతకు ట్రెక్కింగ్, జిమ్, జాగింగ్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నగర వనాల అభివృద్ధితో పాటు యూజర్ ఫేస్ వెల్, గేట్‌పాస్‌లు మెయింటెనెన్స్ కోసం ఫీజులు వసూలు చేస్తారన్నారు.

### ఎర్రచందనంతో రూ.170 కోట్లు ఆదాయం

గత మూడు నెలల క్రితం అడవుల్లో స్మగ్లింగ్‌లో పట్టుబడిన 310 టన్నుల ఎర్రచందనంతో సుమారు రూ.170 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం సమకూరినట్లు చెప్పారు. అదే విధంగా ప్రస్తుతం 5వేల టన్నుల ఎర్రచందనం స్టాకు ఉందని దీని విలువ సుమారు రూ.1500 కోట్ల నుంచి రూ.2వేల కోట్ల వరకు ఉంటుందని త్వరలో గ్లోబల్ టెండర్ ద్వారా ఎర్రచందనం అమ్మకాలు చేపడతామన్నారు.

### మానస సరోవరంలో బోటింగ్‌పై హామీ

గత కొన్నేళ్లుగా మానస సరోవరంలో బోటింగ్ ఏర్పాటు చేయాలని పర్యాటకులు కోరుతూనే ఉన్నారు. ఈ విషయమై విలేకరుల చీఫ్ కన్సర్వేటరును ప్రశ్నించగా ఆయన సానుకూలంగా స్పందించి మానస సరోవరంలో ప్రాథమికంగా తెప్ప బోటు ఏర్పాటు చేసి ప్రయోగం చేస్తామని సఫలమైతే త్వరలో బోటింగ్ ఏర్పాటు చేసి పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని రూపొందిస్తా మన్నారు. రాష్ట్రంలో ప్రణాళిక రచించిన నగర వనాల అభివృద్ధితో పర్యాటక ప్రాం తాలుగా పలు పట్టణాలు అభివృద్ధి చెందడంతో పాటు స్థానికంగా గల ప్రజలకు ఆరోగ్యం, ఆహ్లాదం, ఆనందం, వినోదం, వికాసం పెంపొందించడానికి శాయశక్తు లా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెం చీఫ్ కన్సర్వేటర్ ఫారెస్ట్ తిరుపతి కె.నాగేశ్వరరావు, రాజంపేట డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ వివేక్ ఆనంద్, ఆశా కిరణ్, హెచ్ఎఫ్ఓ నాగమల్లేశ్వరి, మదనపల్లె రేంజర్ ఆఫీసర్ మధన్‌మోహన్‌రెడ్డి, డీఆర్‌వో మధుసూదన్, ఎఫ్ఆర్ఓ శివకుమార్, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.





## యథేచ్ఛగా గోవధలు

- చట్టాలున్నా పట్టించుకోని వైనం
- తాజాగా జంతువుల సంరక్షణపై ప్రభుత్వ హెచ్చరిక
- ప్రభుత్వ హెచ్చరికలు ప్రకటనలకే పరిమితమయ్యేనా?
- ఆందోళన వ్యక్తం చేస్తున్న హిందూ సమాజం

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)



అన్నమయ్య జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పండుగల సందర్భంగా ఆవులు, దూడలు, ఆడ గేదెలను వధించడం సర్వసాధారణంగా మారుతోంది. సుదూరం నుండి ఒంటెలను కూడా రప్పించి మరీ వధిస్తుండడం జరుగు తోంది. జంతుబలులు చట్టప్రకారం నేరమని అలా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా హెచ్చరికలు జారీ చేసింది. దూడలు, గేదెలతో పోల్చుకుంటే ఆవులు అధికంగా వధించబడుతున్నట్లు సమాచారం. ఇలాం టి వారిపై ఆంధ్రప్రదేశ్ గోహత్య నిషేధ చట్టం 1977 క్రింద కేసు నమోదు చేయవచ్చు. అయితే గోవధను చూసి చూడనట్టు పోతుండడం వల్ల గోవధలు జరుగుతున్నా కేసులు నామమాత్రంగా నమోదవుతున్నట్లు ఆరోపణలున్నాయి. దీంతో గోవధ చట్టాలున్నా గోవధలు అధికమయ్యేందుకు కారణమవుతుంది. గోవధకు సంబంధించి హిందూ సమాజాలు ఆందోళన వ్యక్తం చేస్తుండడంతో పాటు గోవులను వధించేందుకు తీసుకెళ్ళే వారిపై ఒక కన్ను వేసి ఫిర్యాదులు చేస్తుండడం జరుగుతోంది. జంతువధ చట్టం ప్రకారం ఆచారాల పేరుతో ఆవులు, గేదెలు, దూడలను వధించడం నేరం. ఎవరు వధించినా, వధకు ప్రేరేపించినా, పశువులను వధకు రవాణా చేసినా శిక్షించబడతారు. ఏదైనా పశువును వధించాలంటే ఆ జంతువు వధకు తగినదని ఆ ప్రాంతానికి నియమించబడిన సమర్ధ అధికారి నుండి వ్రాతపూర్వకంగా ధృవీకరణ పత్రాన్ని పొందాలి. చట్టం లోని నిబంధనల ప్రకారం సమర్ధ అధికారి ద్వారా జారీ చేయబడిన చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా జంతువుల రవాణాను నిషేధిస్తూ రూపొం దించబడ్డాయి. ఒక వాహనంలో 6 జంతువులకు మించి రవాణా చేయరాదు. తాజాగా ప్రభుత్వం షాండీల దగ్గర టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని హైవేలు, నగరాలు పట్టణాలకు ప్రవేశ పాయింట్‌ల వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేయాలని అన్ని జిల్లాల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం. చట్టప్రకారం పశువులను అక్రమ రవాణా చేసేవారితో పాటు, అమ్మినవారు, కొన్నవారు శిక్షార్హులు అవుతారు. ఇలాంటి అనేక నిబంధనలు చట్టంలో ఉన్నప్పటికి ప్రభుత్వం, అధికారుల్లో లోపించిన చిత్త శుద్ధి కారణం చేత విచ్చలవిడిగా గోవులు, పశువుల హత్యలు జిల్లాల్లో జరుగుతున్నాయి. అక్రమ గోవధను మూఢాచారాలతో ప్రోత్సహిస్తున్న వారు లేకపోలేదు. గోవధలకు కొంతమంది అధికారులతో పాటు పలుకుబడి కలిగినవారు సహకరిస్తున్నట్టు ఆరోపణలున్నాయి. గోవధలతో పాటు జంతుబలుల ను జంతు సంరక్షణ చట్టప్రకారం చిత్తశుద్ధితో అమలు చేయగలిగితే జంతు సంరక్షణకు వీలవుతుంది. గో సంరక్షణ అనేది ఒకరకంగా భారతీయ మతపరమైన ఉద్యమం, గోవును దైవంగా భావించడమే ఇందుకు కారణం. అందువల్లే గోవులను రక్షించడం లక్ష్యంగా ఉంది. దీని వధను హిందువులతో పాటు మన దేశంలో బౌద్ధులు, జైనులు, సిక్కులు వ్యతిరేకించడం జరుగుతోంది. 1860లో గోహత్యను వ్యతిరేకించిన పంజాబ్‌కు చెందిన నామ్‌ధారి (కూకా) సిక్కుల ద్వారా ఇటువంటి తొలి కార్యాచరణను గుర్తించవచ్చు. ఆర్యసమాజ్ వ్యవస్థాపకుడు స్వామి దయా నంద సరస్వతి నుండి మహాత్మాగాంధీ వరకు గోవధకు వ్యతిరేకంగా మద్దత్తు లభించింది. కళింగ యుద్ద ం, కురుక్షేత్రంలో రక్తం ఏరులై పారిందంటారు. ఇప్పుడు కూడా ఉత్సవాల్లో, కొత్త సినిమాల విడుదల సమయంలో, వివిధ పండు గల సందర్భం గా, ఆనాదిగా వేళ్లానుకున్న ఆచారాల పేరుతో రక్తం ఏరులై పారు తోంది. అయితే అప్పటికీ ఇప్పటికీ ఒక్కటే తేదా. అప్పుడు పారింది మానవ రక్తమైతే ఇప్పుడు పారుతున్నది జంతువుల రక్తం. ఎన్నో దురాచారాలను రూపు మాపుకున్న మనం మానవత్వాన్ని ప్రశ్నించే బహిరంగ జంతుబలులను అనాదిగా అరికట్ట లేకున్నాం. ఆధికారుల సాక్షిగా, కనిపించని చట్టాల నేపధ్యంలో జంతు బలులు నిరాఘాటంగా జరుగుతున్నాయి. బుద్దుడు జన్మించిన ఈ దేశంలో ఆయన ప్రవచించిన పంచశీలాలలో అతి ముఖ్యమైంది జీవహింస చేయరాదన్నది. ఆచార్య వినోభా వాక్కుల్లో, శ్రీరామక్రిష్ణ పరమహంస సూక్తుల్లో, రవీంద్రనాథ్ ఠాగూర్ చేసిన స్తుతుల్లో, శ్రీ వివేకానంద ప్రవచనాల్లో ఆనాగరిక చర్యగా జీవ హింస ప్రతిధ్వనించింది. మానవ సేవే మాధవసేవ అన్న నానుడి కంటే సర్వప్రాణి సేవే మాధవ సేవంటూ నేటి త్రిదండి చిన్నజీయర్‌స్వామి ఉత్తేజకరమైన ఉప న్యాసాల వెనుక జీవహింసపై వ్యతిరేకత స్పష్టమవుతుంది. జగద్గురు శంకరాచార్యులు నాడు తెలిపినట్లు భారత సమాజంలో ఆయన కాలం నాటికి ఉన్న జంతు బలులు వేద హితాలు కావని, వేదాల లక్ష్యాలనే దెబ్బతీస్తున్నాయని, ఇవి శాస్త్ర ప్రమా ణాలు కావని తన పాండిత్యంతో తర్క నైపుణ్యం చేతనూ నిరూపించినట్టు ఇతి హాసం. కాలజ్ఞానాన్ని ఉపదేశించిన శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మే ంద్ర స్వామి జంతుబలులను నిషేధిస్తూ నిరూపించిన విశ్వజనీయాలు తరతరాల్లో కూడా ఇవి జ్యోతి:పుంజముల్లై వెలుతురు ఇస్తున్న విషయం తెలిసిందే. కానీ ఈ మహానుభావులు ఉపదేశించిన ప్రవచనాల్లో జంతుబలులను వ్యతిరేకించిన అంశాన్ని గుర్తించి చట్టాల ప్రకారం గోవధతో పాటు జంతుబలులను నిషేధించేందుకు సరైన రీతిలో స్పందించాల్సి ఉంది. కబేళాలకు తరలివెళుతున్న మూగ జీవాల రోదనను అర్థం చేసుకొని తాజాగా ప్రభుత్వం జంతు సంరక్షణ చట్టాన్ని ఉల్లం ఘించే వారిపై కేసులు నమోదు దేస్తామని చేసిన హెచ్చరికర నేపధ్యం లోనైనా గోవులతో పాటు అన్ని రకాల జంతువుల సంరక్షించబడతాయని ఆశిద్దాం.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పాటుపడతాం..

- ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు



కడప కార్పొరేషన్, జూన్ 25, ప్రభాతవార్త:

ఉద్యమం విరమించినా సరే నిరంతరం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, ఉద్యోగుల హక్కుల సాధన కోసం కృషి చేస్తూనే ఉంటామని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం కడప ఎన్జీవో కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సీఎం జగన్ కాంట్రా క్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేయడం శుభ పరిణామమన్నారు. 200 శాఖలను 3విభాగాలుగా విడదీసి అందరితో చర్చలు చేయడం హర్షణీయమన్నారు. సెక్రటరీ జనరల్ పరిస్థితి దామోదర్ రావు మాట్లాడుతూ 92 రోజుల ఉద్యమంలో జిల్లాల పర్యటనలు చేశామన్నారు. డాపార్ట్‌మెంట్లు, కార్పొరేషన్లు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసం ధాన స్కీంలతో నడుస్తున్న సంస్థలలో అనేక మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సమస్యల పరి ష్కారం కోసం పాటుపడతామన్నారు. సమావేశంలో ఏపీ జేఏసీ కడప జిల్లా ఛైర్మన్ ఆర్.జీవన్ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కేకే కుమార్, కర్నూలు జిల్లా ఛైర్మన్ వి.గిరికుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ, అన్నమయ్య జిల్లా ఛైర్మన్ నరసింహా కుమార్, ప్రధాన కార్యదర్శి పీఎస్ ఖాన్, సత్యసాయి జిల్లా ఛైర్మన్ మొహినుద్దీన్, ప్రధాన కార్యదర్శి జి.వై.పి.రావుతో పాటు ఆయా జిల్లా నాయకులు అందరినీ ఏపీపీటీడీ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ నరసయ్య, ప్రధాన కార్యదర్శి ఆవుల ప్రభాకర్, జోనల్ కార్యదర్శి ఎన్.రాజశేఖర్, క్లాస్-4 ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మల్లేశ్వరరావు, గ్రామ, వార్డు సచివాలయ సంఘం రాష్ట్ర అధ్య క్షుడు ఎ.అరలయ్య, టైపిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్ నాయక్, జేఏసీ కోశాధికారి రొనాల్డ్ పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి

రాయచోటి రూపురేఖలు మారుస్తా

మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి





రాయచోటి జూన్ 25, ప్రభాతవార్త

రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో రాయచోటి నియోజకవర్గం ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించండి రాయచోటి రూపు రేఖలు మారుస్తానని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఓటర్లను కోరారు. రాయచోటి పట్టణం బోస్ నగర్ వీధుల్లో ఆదివారం రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ రాష్ట్రానికి ఇదేమి కర్మ రచ్చబండ కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి జోరుగా నిర్వహించారు రాయచోటి పట్టణంలో ఇంటర్నల్ రోడ్లన్నీ పగిలిపోయి, భారీగా గుంతలు ఏర్పడడం రాకపోకలకు తీవ్ర అవరోధం ఏర్పడుతుందని రమేష్ కుమార్ రెడ్డి అన్నారు వైసీపీ ప్రభుత్వం కనీసం రోడ్లకు ఉన్న గుంతలు పూడ్చడం కూడా చేయలేదని డ్రైనేజీలు పూడి పోయి మురుగునీరు సక్రమంగా వెళ్ళక దుర్వాసన వెదజల్లుతున్నాయని మున్సిపాలిటీ ఆదాయం ఉన్న ప్రజలకు కనీసం మౌలిక వసతులు కల్పించడంలో విఫలమవు తున్నట్లు రమేష్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఏ వీధికి వెళ్ళినా ఇవే సమస్యలు అధికంగా ఉన్నాయని వెలిగల్లు నీళ్లు కూడా సక్రమంగా ప్రజలకు అందడం లేదని తమ దృష్టికి ప్రజలు తీసుకొచ్చినట్లు రమేష్ కుమార్ రెడ్డి చెప్పారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన తొలి విడత ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్ర ప్రజలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని ముఖ్యంగా మహిళలను దృష్టిలో పెట్టుకొని వారికి పెద్దపీట వేశారని రమేష్ కుమార్ రెడ్డి మహిళలకు తెలియజేశారు.

### బోస్‌నగర్ ప్రజలతో మమేకమైన రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి పట్టణం బోస్ నగర్ పరిసర వీధులలో ప్రజలతో మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి మమేకమై వారి సమస్యలు ఆర్థిక స్థితిగతులు ప్రస్తుత ప్రభుత్వం పనితీరు కూలంకషంగా అడిగి తెలుసుకున్నారు. బోస్ నగర్ పరిసర ప్రాంతాల్లో రమేష్ కుమార్ రెడ్డికి పలుచోట్ల మహిళలు ఘన స్వాగతం పలికి కర్పూర హారతి పట్టారు మహిళల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎనలేని కృషి చేస్తుం దని తెలుగుదేశం పార్టీ హయాంలో మహిళలకు దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేయడం జరిగిందని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రమేష్ కుమార్ రెడ్డి మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి, రూరల్ అధ్యక్షులు మురికి నాటి వెంకటసుబ్బారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ బోనమల జాఫర్ వలి ఆతావుల్లా తెలుగు యువత పట్టణ అధ్యక్షులు ఇనాముల్లా, మాజీ కౌన్సిలర్ మహబూబ్ బాషా, పట్టణ ఉపాధ్యక్షులు రెహ్మాన్ , జగదీష్ కొట్టే చలపతిచ ఇలియాస్, మాసాపేట, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్టంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోంది

మోది నీయంత కాదు... అభివృద్ధి ప్రదాత

బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్



ప్రొద్దుటూరు అర్బన్ జూన్ 25, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్టంలో ప్రస్తుతం అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ పేర్కొన్నారు. ఆదివారం భాజపా ప్రభుత్వం 9 ఏళ్ళ సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం మహా జన సంపర్క్ అభియాన్ బహిరంగ సభ స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో భాజపా జిల్లా అధ్యక్షుడు కర్నాటి ఎల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా పాల్గొన్న సత్యకుమార్ మాట్లాడుతూ గతంలో 1975 జూన్ 25 న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ తన ఎన్నికల అవకతవకలను కప్పి పుచ్చుకునేందుకు ఎమర్జెన్సీ ప్రకటిస్తే, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్టంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం కొంతమంది ప్రధాని మోదీని నియంతగా పేర్కొంటున్నారని, పేదల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. 9 సంవత్సరాలలో దేశంలో 12 కోట్ల మరుగుదొడ్లు, ఏపీలో 45 లక్షల మరుగుదొడ్లు, పీఎం కిసాన్ నిధి ద్వారా రైతులకు ఒక్కొక్కరికి 6500 రూపాయలు అందించారని, కరోనా సమయంలో 80 కోట్ల మంది పేదలకు రేషన్, కొవిడ్ వ్యాక్సిన్ ఫ్రీ డోస్ లు అందించారని వివరించారు. ఆర్టికల్ 360 రద్దు చేయడం ద్వారా దేశాన్ని ఏకీకృతం చేశారని, ప్రక్క దేశాల దాడుల నుండి రక్షించారని, 9 సంవత్సరములలో అధునాతన రవాణా సౌకర్యం ఏర్పాటు చేశారని ఇందు కోసం నియంత అని మాట్లాడుతున్నారనా అని ప్రశ్నించారు. డైరెక్ట్ బెనిఫిట్ ద్వారా మోదీ ప్రజా పాలన అందిస్తూ ప్రజా నాయకుడయ్యారని, బటన్ నొక్కితే ప్రజా నాయకుడు కారని వివరించారు. సీఎం జగన్ అబద్దాల కోరని అధికారంలోకి వచ్చిన సమయంలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మాట తప్పారన్నారు. రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్ నాయుడు మాట్లాడుతూ దేశానికి మోదీ సేవ చేస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు మసి పూసి మారేడు కాయ చేసి రాష్ట ప్రభుత్వం అందిస్తూ స్వంత పత్రికలో డప్పు కొట్టుకుంటోందని విమర్శించారు. ఆర్టికల్ 370 రద్దు చేసి మోదీ దేశాన్ని ఏకత్రాటి పైకి తీసుకువస్తే, సీఎం జగన్ మాత్రం అమరావతి రాజధాని బిల్లు రద్దు చేసి ఏపికి అన్యాయం చేశారన్నారు. ఏపీ నుంచి పరిశ్రమలు ప్రక్క రాష్ట్రాలకు పారిపోతున్నాయని విమర్శించారు. కేంద్రంలో మోదీ సంక్షేమ పాలన అందిస్తోంటే ఏపీలో సీఎం జగన్ దోపిడీ పాలన చేస్తున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు దోచుకోవడంలో పోటీ పడుతున్నారని దుయ్యబట్టారు. ఏపీలో సంక్షేమ పాలన కోసం బిజెపిని ఆదరించాలని తెలిపారు. మాజీ మంత్రి ఆది నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కేవలం బటన్ నొక్కితేనే సంక్షేమం అన్నట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. దేశానికి మేలు జరగా లంటే రక్షణ, వసతుల కల్పన, విదేశాంగ విధానం, విద్యా, వైద్యం పటిష్ఠంగా వుండాలని రిజర్వ్ బ్యాంకు గవర్నర్ పేర్కొన్నారని, వీటిని మోదీ సక్రమంగా నిర్వహిస్తున్నారని వివరించారు. కేంద్ర ప్రభుత్వ రోడ్లలో హాయిగా ప్రయాణం సాగుతుంటే, రాష్ట ప్రభుత్వ రోడ్లలో గర్భిణీలకు సుఖ ప్రసవం అయ్యేలా వుందని వ్యంగ్యంగా విమర్శిం చారు. కార్యక్రమంలో రాష్ట కమిటీ సభ్యులు శివ నారాయణ, జిల్లా ఉపాధ్య క్షులు గొర్రె శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా నాయకులు బాలకృష్ణ యాదవ్, పట్టణా ధ్యక్షులు సుబ్రహ్మణ్యం, నాయకులు నరేష్ కుమార్, నరసింహ ప్రకాష్ పాల్గొన్నారు.

## దేశాన్ని అభివృద్ధి చేస్తున్న ప్రధాని మోదీ

కడప కార్పొరేషన్, జూన్ 25, ప్రభాతవార్త:



వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరి ఏపీలో ప్రచారం చేస్తే సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి కథ సమాప్తం అవుతుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారా యణరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. జగన్ వదిలిన బాణం షర్మిలను జగన్‌రెడ్డి పై ప్రయోగం చేయాలని కాంగ్రెస్ ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోందన్నారు. సీఎం వైఎస్ జగన్‌కు వ్యతిరేకంగా ఏపీలో షర్మిల, విజయమ్మ, సునీత ప్రచారం చేస్తే వైసీపీ క్లోజ్ అవుతుందని ఎద్దేవా చేశారు. ఆదివారం కడప నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో విలేకరులతో బీజేపీ నేత ఆదినారాయణరెడ్డి మాట్లా డుతూ 9 ఏళ్ల బీజేపీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందన్నారు. ప్రధాని మోదీ దేశాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. కాశ్మీర్‌లో ఆర్టికల్ 370, 35-ఎ రద్దు చేసి కాశ్మీర్ ప్రజలకు ముక్తిని ప్రసాదించాలని తెలిపారు. గతంలో లేని విధంగా రక్షణ రంగంలో అధికంగా నిధులు కేటాయించి బలోపేతం చేశారన్నారు. వందే భారత్ రైళ్లు ప్రవేశపెడుతున్నారని చెప్పారు. నేషనల్ రహదారులు నిర్మించి దేశం నలుమూలల కనెక్టివిటీ చేశారని కొనియాడారు. 32 శాతం ఉన్న రాష్ట్రాల వాటాను 42 శాతానికి పెంచారని గుర్తు చేశారు. స్వదేశీ విద్యా విధానాన్ని ప్రదేశపెట్టి స్వావలంభన దిశగా భారత్ అడుగులు వేస్తోందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇతర దేశాల్లో భారత్ పరపతి పెరుగుతుందన్నారు. భారత సరిహద్దులో రక్షణ వ్యవస్థ పటిష్టం చేశారని తెలిపారు. అనంతరం మేధావుల సదస్సులో పాల్గొ న్నారు. సదస్సుకు ముఖ్య అతిథిగా జాతీయ నాయకులు, సత్యకుమార్ హాజ రయ్యారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, బీజేపీ నాయకులు బాలకృష్ణ యాదవ్, లక్ష్మీ నారాయణరెడ్డి, సింగారెడ్డి రామచంద్రారెడ్డి, మునగా సతీష్, లక్ష్మణరావు, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మర్రికుంటపల్లెలో వీధిలైట్లు ఏర్పాటు

కలికిరి, జూన్ 25, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలోని కొత్తహరిజనవాడ, పాత హరిజనవాడ, బోడిరెడ్డిగారిపల్లె, కొత్తగజ్జలవారిపల్లెల్లో ఎంపీడీవో గంగయ్య ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, కార్యదర్శి వి.గాయత్రిల ఆధ్వర్యంలో వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు వీధిలైట్లు మరమ్మతులకు గురికావడంతో వాటి స్థానంలో కొత్త ఎల్ఈడీ విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయడంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అందులో గ్రామాల్లో గంగమ్మ జాతరలు నిర్వహిస్తున్న సమయంలో కొత్త ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేయడంతో స్థానికులు ఎంపీడీవోకు, సర్పంచ్, కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సార్.. మాపై కరుణ చూపండి..!

– ప్రమాదకరంగా ఉన్న 11వ కేవీ విద్యుత్తు లైన్ మార్చండి

కలికిరి, జూన్ 25, ప్రభాతవార్త:



సార్.. మాపైన కరుణ చూపండి.. క్షణక్షణం విద్యుత్తు సమస్యతో ఏ సమస్యలో ఏం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నామని గ్రామస్థుడు గుంటప్ప ట్రాన్స్‌కో అధికారులకు మొరపెట్టుకుంటున్నాడు. మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ కొత్త హరిజనవాడలోని గుంటప్ప ఇంటి ముందు విద్యుత్తు స్తంభం ఉంది. ఆ స్తంభంపై విద్యుత్తు లైను వెళ్తోంది. ఇంటి తలుపు ముందే విద్యుత్తు స్తంభం ఉండడం ఇటీవల విద్యుత్తు షాక్ తగలడంతో తన కుమారుడికి గాయాలై ఆసుపత్రిపాలైనట్లు తెలిపారు. ఇటీవల జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి కూడా మొరపెట్టుకోవడం జరిగింది. అయినప్పటికీ ఎలాంటి చర్యలూ లేవు. కావునా ఇప్పటికైనా సంబంధిత ట్రాన్స్‌కో అధికారులు స్పందించి 11వ కేవీ విద్యుత్తు లైన్ మార్చేలా చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

# నాటి ఉపాధ్యాయులే మాకు మార్గదర్శకులు



తంబళ్లపల్లె, జూన్ 25, ప్రభాతవార్త:

అలనాటి మా ఉపాధ్యాయులు క్రమశిక్షణతో విద్య నేర్పి నేడు మేము ఈ స్థాయిలో ఉండడానికి మార్గదర్శకులుగా నిలిచారని విద్యార్థులు కొనియాడారు. ఆదివారం తంబళ్లపల్లె జడ్పీ హైస్కూలులో 1990-91 సంవత్సరం పదో తరగతి విద్యార్థుల అపూర్వ కలయిక సమావేశం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా అప్పటి హెడ్మాస్టర్ సిద్దారెడ్డి, ఉపాధ్యాయులు ఫిరోజ్‌ఖాన్, నారాయణ, వెంకటరమణలకు పూర్వ విద్యార్థులు పూలపాన్పుపై సాగర స్వాగతం పలికి పాదాభిషేకం నిర్వహించారు. అనంతరం పరమపదించిన ఉపాధ్యాయులు నాగిరెడ్డి, కొట్టాల వెంకటరమణ, ఎర్రంరెడ్డి, శివప్రసాద్, కరీంసాబ్ చిత్రపటాలకు పూజలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గతంలో వారు తమకు ఉపదేశించిన విద్యతో పాటు క్రమశిక్షణ గుర్తు చేసుకొని వారు మన మధ్య లేరని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సన్మాన గ్రహీతలు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మూడు దశాబ్దాలు దాటిన అప్పటి విద్యార్థులు తమను గుర్తుంచుకొని సన్మానించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు చెప్పారు. వారు ఉన్నత స్థాయికి చేరినా మమ్మల్ని స్మరించుకోవడం విద్యార్థులు, ఉపాధ్యాయుల అనుబంధం చిరస్మరణీయమన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరి మంచి పేరు సంపాదించినప్పుడే ఉపాధ్యాయుడికి గర్వకారణమన్నారు. విద్యార్థుల భవిష్యత్తులో పది కాలాలపాటు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. విద్యార్థులు మాట్లాడుతూ మాకు చదువు నేర్పిన గురువులు మాకు దేవుళ్లతో సమానమని వారు ఎక్కడున్నా మా మనసులో చిరస్థాయిగా నిలిచిపోతారని వారు ఆయురారోగ్యాలతో కలకాలం సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ పూర్వపు సంఘటనలను నెమరువేసుకొని ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ అపూర్వ కలయిక కార్యక్రమంలో మలిగి రాఘవరెడ్డి, జుంజర్‌పెంట కృష్ణమూర్తి నాయుడు, దాదంవడ్డిపల్లి స్వామింరెడ్డి, మల్లికార్జున, బోయలచెరువు గంగాధర్, టీస్టాల్ శివ, గోల్డ్‌షాప్ రమేష్, నీరుగట్టి వెంకటరమణారెడ్డి, నడించర్ల శ్రీనివాసులు, రామిగానిపల్లి సుధాకర్‌రెడ్డి, శంకర్, సూర్యోదయ, కిరణ్‌కుమార్, అమర్‌నాథ్‌రెడ్డి, పరమేశ్వరి, పార్వతి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు



కడప కార్పొరేషన్, జూన్ 25, ప్రభాతవార్త:

శిల్పారామంలో పాఠశాల విద్యార్థుల నృత్యాలు వీక్షకులను కనువిందు చేశాయి. విస్ప్రా మూవీ పద్మాకర్ సహకారంతో కడపలో ఆదివారం కడప శిల్పారామంలోని సాంస్కృతిక కళావేదికపైన డ్యాన్స్‌లు వీక్షక ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ముద్ర డ్యాన్స్ అకాడమీ విజయశాంతి బృందం క్లాసికల్ పల్లె జానపద నృత్యాలు అలరించాయి. కార్యక్రమాలను శిల్పారామం పరిపాలనాధికారి పి.శివప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.

# ఎమర్జెన్సీ.. ప్రజాస్వామ్యానికి చీకటి అధ్యాయం

– బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాలి హరిప్రసాద్



వేంపల్లె, జూన్ 25, ప్రభాతవార్త :

ప్రజాస్వామ్య దేశంలో ఎమర్జెన్సీ అనేది ప్రజాస్వామ్యానికి చీకటి అధ్యాయం అని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాలి హరిప్రసాద్ అన్నారు. ఎమర్జెన్సీ విధించి నేటికి 48 ఏళ్ల అయిన సందర్భంగా ఆయన సమావేశంలో మాట్లాడారు. భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ పౌరుల కనీస హక్కులను కాలరాస్తూ నాటి ప్రధాని ఇందిరాగాంధీ 1975 జూన్ 25న సాయంత్రం దేశంలో ఎమర్జెన్సీ విధించిందన్నారు. దాదాపు 21నెలల పాటు కొనసాగిందన్నారు. నాటి కాంగ్రెస్ దురాగతాలను నేటి తరానికి తెలియజేసి ప్రజాస్వామ్యం గొప్పదనాన్ని చాటేందుకే జూన్ 25న ప్రజాస్వామికవాదులు ఎమర్జెన్సీ వ్యతిరేక దినంగా పాటిస్తున్నాన్నారు. ఎమర్జెన్సీ కాలంలో బయటకు కనపడని అమానవీయ ఘటనలు ఎన్నో జరిగాయన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడిన వారందరికీ జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుష్మా, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు సునీల్‌కుమార్, మునగాల చంద్ర, బీజేపీ మండల అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, గోపీనాథ్‌రెడ్డి, శివ, నాగేష్, శివ, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యాల నివారణపై పరిశోధనలు చేయాలి

ఏఐసిటిఈ ఛైర్మెన్ సీతారాం




కురబలకోట, జూన్ 25 ప్రభాతవార్త :

రోజు రోజుకు పర్యావరణం కాలుష్యం అవుతోందని నివారణపై విద్యార్థులు పరిశోధనలు చేయాలని ఏఐసిటీఈ ఛైర్మెన్ టిజి.సీతారామ్ అన్నారు. ఆదివారం మిట్స్ కళాశాల ఆవరణంలో మొక్కలను ఆయన నాటారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకొంటారని అలా కాకుండా ప్రతి విద్యార్థి ఒక్కొ మొక్కను నాటి సంరక్షించాలన్నారు. భూమికి అత్యంత హానికరం చేస్తున్నది మనమేనని ప్రపంచ దేశాలు కూడా రకరకాల కాలుష్యాలను సముద్రాల్లోకి పంపుతున్నారని చెప్పారు. ప్లాస్టిక్ వ్యర్థాల సమస్య మనకు అధికంగా ఉందని దీని నివారణకు విద్యార్థులు నూతన పరిశోధనలు చేయాలన్నారు. సోమవారంన ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ తరపున ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థి ఒక మొక్కను నాటాలని ప్రతిపాదన చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, గవర్నరింగ్‌బాడి జనరల్ టిజి.రవికుమార్, ఎన్‌సిసి అధికారి నవీన్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షలో సమస్యలు పరిష్కారం



కురబలకోట, జూన్ 25 ప్రభాతవార్త:

జగనన్న సురక్ష కార్యక్రమంలో సమస్యలను పరిష్కరించుకోవాలని ఎంపిపి దస్తగిరిసాబ్ అన్నారు. అంగళ్ళు, ముదివేడు పంచాయితీల్లో ఇంటింటాసర్వే కార్యక్రమాన్ని సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, గృహసారధులు సర్వే నిర్వహిస్తున్నారు.కార్యక్రమంలో ప్రజలకు అర్హులైన వారికి సర్టిఫికెట్లు తదితర పథకాలపై వివరిస్తూ ధరఖాస్తు చేసుకోవచ్చునని ప్రజలను కోరుతున్నారు. అంగళ్ళు సర్వే కార్యక్రమంలో డిఎల్‌పిఓ నాగరాజ, డిఎల్‌డిఓ లక్ష్మీపతి, ఎంపిపి దస్తగిరిసాబ్, ఎంపిడిఓ దిలీప్‌కుమార్‌లు, గ్రామ సెక్రటరీ ఎంజిటి ప్రసాద్, ముదివేడు గ్రామంలో జరిగినసర్వే కార్యక్రమంలో తహశీల్దార్ భీమేశ్వర్‌రావు, ఈఓఆర్‌డి అబ్దుల్ షూకూర్, గ్రామ సెక్రటరీలు రామప్పనాయుడు, వాలీంటీర్లు పాల్గొన్నారు.

# మహిళపై దాడిచేసిన వ్యక్తిపై కేసు నమోదు


మదనపల్లెక్రైం, జూన్ 25 ప్రభాతవార్త :

పోలీస్‌స్టేషన్ ఎదుట మహిళపై దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణ తెలిపారు. సిఐ కథనం మేరకు వివరాలిలా వున్నాయి. పట్టణంలోని రామారావుకాలనీకి చెందిన దాదాపీర్ రెండోభార్య షాహిదా, మొదటి భార్య కుమారులకు కొంతకాలంగా ఆస్తివివాదం నడుస్తోంది. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం మొదటిభార్య కుమారుడు నజీర్, సాహిదాపై దాడికి పాల్పడ్డాడు. దీంతో ఈమె పోలీసులకు ఫిర్యాదు చేయగా స్టేషన్ వద్దకు వచ్చిన నజీర్ మరోసారి పోలీసుల ఎదుట దాడి చేశాడు. దీన్ని అవమానంగా బావించిన షాహిదా గాజు ముక్కలు తిని ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. వెంటనే ఆమెను జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు నజీర్‌పై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

# బహుళ ప్రయోజనాల కోసమే మిట్స్‌లో రేడియోస్టేషన్ ప్రారంభం

హాజరైన ఏఐసిటిఈ ఛైర్మెన్ సీతారం, విజయభాస్కర్‌చౌదరి

కురబలకోట, జూన్ 25 ప్రభాతవార్త :



కురబలకోట మండలంలోని అంగళ్ళుకు సమీపాన ఉన్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు సైన్స్ ఆల్‌ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఏఐసిటిఈ) న్యూఢిల్లీ ఛైర్మెన్ ప్రొఫెసర్ టిజి.సీతారాంచే కమ్యూనిటి రేడియో 90, 8ఎంహెచ్‌జడ్‌ను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ముందుగా జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. కళాశాలలో స్థాపించిన మిట్స్ కమ్యూనిటి రేడియోను చూసి కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరిని అభినందించారు. మారుమూల గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి ఒక రేడియోను ఆవిర్భవించడం రేడియో స్టేషన్‌చే ఎంతో మందికి టెక్నాలజీ, వ్యవసాయం, విద్య వంటి మొదలైన వాటి గురించి సమాచారం, సూచనలు అందించడం జరుగుతుందన్నారు. రేడియో ద్వారా సామాన్య ప్రజానీకం నుంచి చిన్న, పెద్ద వారికి అన్ని రంగాలపై అవగాహన అనేది పెరగాలని మిట్స్ కళాశాల కృషి చేయడం సంతోషకరమన్నారు. కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్‌చౌదరి మాట్లాడుతూ ఏఐసిటిఈ న్యూఢిల్లీ ఛైర్మెన్ ప్రొఫెసర్ టిజి.సీతారం మా కళాశాలకు విచ్చేసి ఈ రేడియో స్టేషన్‌నుప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ముఖ్యంగా రైతులకు వ్యవసాయ సూచనలతో పాటు గ్రామీణ ప్రజానీకానికి కావాల్సిన అంశాలపై వారి అభివృద్ధికి దోహదపడేలా చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఆర్‌ఆర్‌ఆర్ అకాడమి ద్వారకనాథ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, డిఎస్‌పి కేశప్ప పాల్గొన్నారు.

# రెడ్లసంఘం ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా

మదనపల్లె, జూన్ 25 ప్రభాతవార్త :



మదనపల్లె రెడ్ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేసినట్లు కంభం నాగభూషన్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. తొమ్మిది ఏళ్ళ క్రితం రెడ్ల సంక్షేమ సంఘం సభ్యులు అందరూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రధాన కార్యదర్శి పదవిని అప్పగించారు. కమిటీ సహాయసహకారాలతో సంక్షేమ సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేశానని తెలిపారు. కమిటీలోనే కొందరు సభ్యుల అనాలోచిత నిర్ణయాలు వల్ల రాజీనామా చేయాల్సి వచ్చిందని తెలిపారు. ఈ మేరకు సంఘం అధ్యక్షులకు తన రాజీనామా పత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు.

# నేడు దువ్వూరులో గడప గడపకు

దువ్వూరు, జూన్ 25, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులోని సచివాలయం-2లో సోమ, మంగళవారాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. దువ్వూరులోని ఇందిరమ్మ కాలనీ, కృష్ణం క్వార్టర్స్, మారుతీనగర్, మద్దిపాలెం, వీరారెడ్డిపేట, జిల్లాపరిషత్ హైస్కూలు పరిధిలో 2 రోజుల పాటు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని ఆయా గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సిబ్బంది పాల్గొనాలన్నారు.

# విరగబూసిన బ్రహ్మకమలాలు


రామసముద్రం, జూన్ 25 ప్రభాతవార్త :



రామసముద్రం మండలంలోని కుదరుచీమనపల్లె పంచాయితీ, గుంతయంబాడీ గ్రామంలో శారదమ్మ ఇంటి ఆవరణంలో బ్రహ్మకమాలు విరగబూశాయి. ఒకొక్క మొక్కకు 12పుష్పాల వరకు విరగబూసాయి. ఈ పుష్పాలు గత నాలుగేళ్ళుగా మే, జూన్ నెలల్లో పూస్తున్నట్లు తెలిపారు.

# జగనన్న సురక్ష పథకం గ్రామ సభల షెడ్యూల్


తంబళ్లపల్లె, జూన్ 25, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని 12 గ్రామ సచివాలయాల పరిధిలో జులై 1 నుంచి ప్రారంభమయ్యే జగనన్న సురక్ష గ్రామ సభల షెడ్యూలును ఎంపీడీవో ఆనంద్‌కుమార్ విడుదల చేశారు. ఈ గ్రామ సభలు తహసీల్దార్ శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ రాజశేఖర్ నాయక్ మొదటి టీం, ఎంపీడీవో ఆనంద్‌కుమార్, ఆర్ఐ రవీంద్ర నాయక్ 2వ టీం ఆధ్వర్యంలో గ్రామ సభలు జరుగుతాయి. జులై 1న కోటకొండ సచివాలయం, 4న కుక్కరాజుపల్లి, 5న ఎద్దులవారిపల్లి, 6న రేణుమాకులపల్లి, 7న గుండ్లపల్లి, 11న కన్నెమడుగు, 12న కోసువారిపల్లి, 13న బాలిరెడ్డిగారిపల్లి, 14వ తేదీన కొటాల, 15న గోపిదిన్నె, 18న చేలూరివాండ్లపల్లె, 20న తంబళ్లపల్లె సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష గ్రామ సభలు జరుగుతాయన్నారు. తహసీల్దార్ టీంలో సహాయ అధికారులుగా సూపర్‌వైజర్లు ధనలక్ష్మి, శ్వేతారెడ్డి, ఉపాధి హామీ ఇంజినీర్ రామన్న, ఐకేపీ సీసీ అంశిరబేగం, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అశోక్‌కుమార్, ఏపీవో అంజనప్ప, ఎంపీడీవో టీంలో సీసీ భద్రయ్య, ఆర్ఐ రవీంద్రనాయక్, ఏపీఎం గంగాధర్, సిరికల్చర్ అధికారి నంజుండవావ్, హౌసింగ్ ఏఈ సుజాత, సీసీ భవాని శంకర్‌లు పాల్గొంటారని ప్రజలు తమ సమస్యలను గ్రామసభ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామని ఎంపీడీవో ఆనంద్‌కుమార్ విలేకరులకు తెలిపారు.

# హాకీ మైదానంలో జనంతో టీ జనసేన

రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి



మదనపల్లె, జూన్ 25 ప్రభాతవార్త :

పట్టణంలోని బిటి కళాశాల హాకీ మైదానంలో ఆదివారం జనంతో టీ జనసేన అన్న కార్యక్రమాన్ని రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు ఏపి బైబై వైసిపి అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకువచ్చేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గాజుగ్లాసు గుర్తు ప్రజల్లోకి తీసుకుపోవడానికి ప్రతి ఆదివారం జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహిస్తు ప్రజలను చైతన్యవంతులుగా చేయడమే లక్ష్యమన్నారు. మదనపల్లె నియోజకవర్గంలో వైసిపిని ఓడించి జనసేన పార్టీ ముందుకు పోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. దీనికి ప్రజలు కూడా మాకు అనుగుణంగా స్పందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జంగాల శివరామ్, అడపా సురేంద్ర, జగదీష్, మహన, గడ్డం లక్ష్మీపతి, కుమార్, నాగ, నగేష్, అర్జున, వేణు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరులకు రాజకీయ శిక్షణ తరగతులు

రాయచోటి, జూన్ 25 ప్రభాతవార్త :




అన్నమయ్య జిల్లా లోని 6 శాసనసభ నియోజకవర్గ కేంద్రాల్లోనూ ఒక్కో నియోజకవర్గంలో మూడు రోజులపాటు వడ్డెర ప్రముఖులతో కలిసి రాజకీయ శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని చల్లా జయకర్ ప్రకటించారు.స్థానిక లివైష్ణవి స్టడీ సెంటర్లోలి జరిగిన ఒడ్డెర కులస్తుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాధికారంతో సాధించలేనిది లేదని కులస్తులు తెల్సుకోవాలన్నారు. రాయచోటి,పీలేరు,తంబళ్లపల్లి నియోజ కవర్గాల్లో వడ్డెర్ల ఓట్లు గెలుపును శాసించగలుగుతున్నాయని,అయినప్పటికీ ప్రజా ప్రతినిధులు కాలేకపోతున్నందుకు కారణం రాజకీయ చైతన్యం లేకపోవ డమేనన్నారు.ఈ పర్యాయం రాజకీయ వెనుక బాటుతనాన్ని అధిగమించి మన అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకుని మన సత్తా చాటుదామని ఆయన అన్నారు. అనంతరం ఆయన్ను ఉద్యోగసంఘ నాయకులు ఘనంగా సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో వడ్డెర మేధావుల ఫోరం కన్వీనర్ కె.జీవా నందం బీసీ ఉద్యోగసంఘ నాయ కులు టి.రామాంజులు,రేపన. రామాంజులు బిజెపి ఓబీసీ మోర్చా అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రేపన.శివప్రసాద్ ప్రముఖ రియల్టర్ రేపన.రాంప్రసాద్ వడ్డెర చైతన్య సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డేరంగుల.వెంకటేష్ బత్తల వెంకట్ర మణ,సి.రెడ్డెయ్య దేరంగుల.వెంకటేష్ మల్లెల.రెడ్డప్ప పసుపులేటి ప్రభాకర్ డి.వెంకటేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా సభ్యులందరి ఏకాభిప్రాయంతో లిఅన్నమయ్య వడ్డెర సంక్షేమ సంఘాన్నిలి ఏర్పాటు చేసి రాష్ట్ర తాత్కాలిక కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.సంఘానికి కన్వీనర్ గా చల్లా జయకర్ కో- కన్వీనర్ గా కే.జీవానందం ప్రచార కార్యదర్శిగా దేరంగుల వెంకటేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నేడు ద్రౌపతి కళ్యాణం

కేవి.పల్లె, జూన్ 25 ప్రభాతవార్తః

మండలంలోని గర్నిమిట్టలో జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా సోమవారం నేడు ద్రౌపతి కళ్యాణోత్సవం జరగనుంది. ఈఉత్సవానికి రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పాల్గొననున్నట్లు జడ్పీటీసీ సభ్యురాలు గజ్జల శ్రుతి తెలిపారు. మండలంలోని వైకాపా నాయకుల, కార్యకర్తలు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచిలు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గహసారధులు తప్పకుండా హాజరు కావాలని తెలిపారు.

# మాతమ్మను దర్శించుకున్న జనసేన నేత దినేష్



రాజంపేట అర్బన్, జూన్ 25 ప్రభాతవార్త

రాజంపేట పట్టణం దిగువ బసినాయుడుగారి పల్లె మాతమ్మ జాతరలో జనసేనపార్టీ నేత అతి కారి దినేష్ పాల్గొన్నారు. జాతర నిర్వహకుల ఆహ్వానం మేరకు మాతమ్మను దర్శించుకున్నారు. జాతరకు వచ్చిన దినేష్‌కు స్థానికు లు ఘనస్వాగతం పలికారు. అలాగే స్థానిక సీతారాముల ఆలయం, గంగమ్మతల్లి ని కూడ ఆయన దర్శించుకున్నారు. జాతర నిర్వహణకు సహకరించిన దినేష్‌కు ఆలయ నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు సాంబ, హరిక్రిష్ణ, పోలిశెట్టి శ్రీను, గుగ్గిళ్ల నాగార్జున, హేమంత్, రవి, సునీల్, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గర్నిమిట్ట యల్లమ్మ ఆలయంలో బోణాల సందడి గ్రామోత్సవం



కేవి.పల్లె,జూన్25 ప్రభాతవార్తః

మండలంలోని గర్నిమిట్టలో వెలసిన శ్రీగర్నిమిట్టయల్లమ్మ దేవత ఆలయంలో ఆదివారం భక్తులు బోణాలతో సందడిగా మారింది. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి బోణాలు చెల్లించి కొబ్బరికాయలుకొట్టి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రంగర్నిమిట్టలో అమ్మవారిని పల్లకిలో ఉంచి డప్పు వాయిద్యాలుమేళతాళాలతో బాణా సంచా పేల్చి వేడుకలలో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి కుటుంబం వారు అమ్మవారికి పూజలు జరిపారు. భక్తులకు తీర్థప్రసాదాలుతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# పద్మావతి నగర్ నందు నూతన ట్రాన్సుఫార్మర్ ఏర్పాటు

పీలేరు, జూన్ 25 ప్రభాతవార్తః



స్థానిక ఆర్టీసీ నల్లగుట్ట, పద్మావతీనగర్ నందు వోల్టేజీ సమస్య ఎక్కువగా ఉందని ప్రజలు స్థానిక సర్పంచి హబీబ్‌బాషా దష్టికి తీసుకురాగా స్పందించిన సర్పంచి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి దష్టికి ప్రజల సమస్యను తీసుకెళ్లారు. మంత్రి, ఎంపీ, ఎమ్మె ల్యే ఆదేశాల మేరకు పద్మావతీనగర్, ఆర్టీసీ నల్లగుట్ట నందు నూతన ట్రాన్సు ఫార్మర్‌ను ఏర్పాటుచేసి ఆప్రాంత ప్రజల విద్యుత్ సమస్యలను పరిష్కరించినట్లు సర్పంచి తెలిపారు. సర్పంచి వెంట ప్రజా ప్రతినిధులు,ఆప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

# కెంపే గౌడ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

– తంబళ్లపల్లె నియోజకవర్గ మొరుసుకాపు రెడ్డిల విజ్ఞప్తి



బి.కొత్తకోట, జూన్ 25, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోట నగర పంచాయతీలోని ఈనెల 27వ తేదీ మంగళవారం ఆనాటి విజయనగర సామ్రాజ్య సామంత రాజు, బెంగళూరు మహానగర నిర్మాత, దీశాలి, ధైర్యశాలి అయిన మొరుసుకాపు (వక్కలిగ) చెందిన కెంపే గౌడ 514వ జయంతి వేడుకలను తంబళ్లపల్లె నియోజకవర్గం మొరుసుకాపు రెడ్డి సామాజిక వర్గం ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రతి మొరుసుకాపు కుటుంబ సభ్యులు స్వచ్ఛందంగా హాజరై విజయవంతం చేయాలని నియోజకవర్గ మొరుసు కాపు సంఘ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ 27వ తేదీ 6వ నెల 1510వ సంవత్సరంలో జన్మించిన మొరుసుకాపు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కెంపే గౌడ జీవిత చరిత్ర భావితరాల వారికి మార్గదర్శనం, స్ఫూర్తిదాయకమన్నారు. విజయనగర సామంత రాజుగా తీసుకున్న నిర్ణయాలు పరిపాలన దక్షిత ఆనాటి ప్రజల నుంచి విశేషమైన ఆధరణ గౌరవం లభించిందని కొనియాడారు. ఆయన మరణించినా కూడా అన్ని వర్గాల ప్రజలు ఆయనను స్మరించుకుంటూ ఆయన చేసిన సేవలను, పరిపాలన పరంగా తీసుకున్న చారిత్రాత్మకమైన నిర్ణయాలను పరిపాలన దక్షతను భావితరాలకు తెలియజేస్తున్నారన్నారు. ఈనెల 27వ తేదీ తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోటలో జరిగే ఆ మహనీయుని జయంతి వేడుకలకు హాజరై నివాళులు అర్పించిన ఆయన చూపిన మార్గంలో పయనించేలా భావితరాలను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే బైక్ ర్యాలీ, ఆత్మీయ సమావేశం ఉంటుందని తెలిపారు. వక్కలిగ సామాజిక వర్గానికి చెందిన ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మురుసు కాపు నాయకులు ఎన్నారై కదిరి నాయనకోట జయచంద్రారెడ్డి, ఎం.ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డి, మార్కురి ఆంజనేయరెడ్డి, గిరిదర్ రెడ్డి, శివారెడ్డి, రెడ్డప్పరెడ్డి, నరసింహారెడ్డి, లోకనాథ్‌రెడ్డి, జయభారత్‌రెడ్డి, మాధవరెడ్డి, రమేష్‌రెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జములు బాష మృతి తీరని లోటు

పోరుమామిళ్ళ రూరల్, జూన్ 25ప్రభాతవార్త:



ప్రముఖ కళాకారుడు, జన విజ్ఞాన వేదిక కార్యకర్త, సామాజిక స్పృహ కలిగిన జములు బాష మృతి పోరుమామిళ్ళ మండల వాసులకు తీరని లోటని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు గఫార్, ఖాసీం వల్లిలు అన్నారు. ఆదివారం పోరుమామిళ్ళలోని గ్రంథాలయంలో లైబ్రేరియన్ అఫ్రిది అధ్యక్షతన జములు బాష స్మంసరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జములు బాష మంచి రంగస్థల నటుడని తన చక్కని కంఠస్వరంతో ప్రేక్షకులను అలరించే వారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు పవన్‌కుమార్, బాదుల్లా, సిద్దయ్య, ఖాజావల్లి తదితరులు పాల్గొన్నారు.

# సీతక రమాదేవి భౌతికకాయానికి నివాళులర్పించిన సుగవాసి

చిన్నమండెం, జూన్ 25ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని బలిజపల్లెలో సీతక కృష్ణారెడ్డి భార్య రమాదేవి శనివారం రాత్రి గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలిసి ఆదివారం మాజీ టిటిడి పాలకమండలి సభ్యులు, రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సుగవాసి ప్రసాద్‌బాబు గ్రామానికి విచ్చేసి భౌతికకాయానికి నివాళులు అర్పించివారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిద్దయ్య, శంకర, తోహిద్, రాంప్రసాద్, రామాంజనేయులు పాల్గొన్నారు.

# అర్హులను గుర్తించడమే జగనన్న సురక్ష లక్ష్యం

గాలివీడు, జూన్ 25 ప్రభాతవార్తః



ప్రభుత్వ పథకాలు అందని అర్హులను గుర్తించి వారికి సంక్షేమ ఫలాలను అందించడమే జగనన్న సురక్ష పథకం లక్ష్యమని జేసిఎస్ అధికారి దివాకర్ నాయక్,కన్వీనర్ ఎస్.కె ఖాదర్ మొహిద్దీన్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గోపనపల్లె,ఎగువగొట్టివీడు గ్రామాల్లో జగనన్న సురక్ష పథకంపై సచివాలయ కన్వీనర్ లు,గృహసారథులు, వాలంటీర్లతో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏ కారణంతోనైనా ప్రభుత్వ పథకాలు అందని అర్హులు వుంటే వారిని గుర్తించేలా ఇంటింటినీ జల్లెడపట్టి సంక్షేమ ఫలాలు అందివ్వడం జరుగుతుందన్నారు.అందులో భాగంగా జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వివాహ ధ్రువీకరణ పత్రాలు,మ్యుటేషన్లు, ఫోన్ నంబర్‌కు ఆధార్ అనుసంధానం, పంట సాగు కార్డులు, కొత్త రేషన్ కార్డు లేదా రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో మార్పులు చేర్పులు వంటి 11 రకాల సర్టిఫికెట్లను సర్వీసు రుసుము లేకుండా ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచ్ లు కేశవరెడ్డి,మల్లికార్జున నాయుడు,ఎంపిటిసి చిన్నపరెడ్డి పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం

– ఎండీవో విజయారావు

ఓబులవారిపల్లె, జూన్ 25, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా అధికారులు వివిధ పరిష్కార మార్గాలు చూపి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో విజయారావు సూచించారు. ఆదివారం పెద్దఓరంపాడు గ్రామంలో నిర్వహించిన పంచాయతీ కార్యాలయ సిబ్బంది అధికారులు వాలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేసి సోమవారం నుంచి గ్రామంలో ఇంటింటా జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు తెలపాలని ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదేవరాయ నల్లగంగమ్మ తల్లి దర్శనానికి పోటెత్తిన భక్తులు

– ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



సంబేపల్లె, జూన్ 25, ప్రభాతవార్త:

శ్రీదేవరరాయ నల్ల గంగమ్మ తల్లి దర్శనానికి జిల్లాల నలుమూలల నుంచి భక్తులు పోటెత్తారు. ఆదివారం ఆశాడమాసం సప్తమి తిది సంగమమమైన సందర్భంగా భక్తులు వేకువజాము నుంచి దేవరరాయి నల్ల గంగమ్మ తల్లిని భక్తులు దర్శించి వారి మొక్కులను తీర్చుకున్నారు. బానసప్తమి కావడంతో నవగ్రహాలకు అధినేత అయిన సూర్య భగవానులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్లగంగమ్మ తల్లిని ప్రత్యేకంగా అలంకరించారు. వచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# బ్రౌన్ లైబ్రరీకి నిధులు విడుదల చేయాలి

వేంపల్లె, జూన్ 25, ప్రభాతవార్త :



కడప నగరంలో ఉన్న బ్రౌన్ లైబ్రరీ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. తెలుగుభాషోద్ధారకుడైన సర్ సి.వి. బ్రౌన్ పేరిట స్వర్గీయ జానమద్ది హనుమత్‌శాస్త్రి కృషితో కడప నగరంలో ఉన్న బ్రౌన్ లైబ్రరీ ఎంతో ప్రతిష్ఠాత్మకమైనదని, కడప జిల్లాకు గర్వకారణమని తులసిరెడ్డి అన్నారు. ప్రస్తుతం లైబ్రరీ భవనం శిథిలావస్థకు చేరుకుందని, స్థలం కూడా చాలడం లేదన్నారు. భూసేకరణ కోసం రూ.2.50కోట్లు, భవన నిర్మాణం కోసం రూ.3.00కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం రెండేళ్ల క్రితం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఇప్పటికైనా వెంటనే నిధులు విడుదల చేయాలని తులసిరెడ్డి ముఖ్యమంత్రిని కోరారు. జమ్మలమడుగు నియోజకవర్గంలోని కొండాపురం మండలం గండికోట వద్ద పెన్నానదిపై నిర్మించిన గండికోట ప్రాజెక్టు వల్ల నిర్వాసితులైన కుటుంబాలకు మూడేళ్లైనా పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించకపోవడం శోచనీయం అన్నారు. ఇంకా ప్రభుత్వం నిర్వాసితులకు రూ.453కోట్లు పరిహారం కింద చెల్లించాల్సి ఉందన్నారు.

# వర్షాలు కురిపించి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండేలా కరుణించి కాపాడు తల్లి

– శ్రీశ్రీ అనంతపురం గంగమ్మ దేవతకు ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గడికోట మోహన్‌రెడ్డి



లక్కిరెడ్డిపల్లె, జూన్ 25, ప్రభాతవార్త:

వర్షాలు కురిపించి ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండేలా కరుణించి కాపాడు తల్లి అంటూ మండలంలోని శ్రీశ్రీ అనంతపురం గంగమ్మ దేవతకు ఆదివారం లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాపురం మండలం గంగనేరు రాచపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సీపీ నాయకులతో కలిసి గంగమ్మ దేవతకు మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రత్యేక అధికారి రవీందర్‌రాజు, గంగమ్మ ఆలయ ఛైర్మన్ నరసింహరెడ్డి, ఆలయ పూజారులు చంద్ర, రెడ్డి శేఖర్‌లు అమ్మవారి దర్శనాన్ని కల్పించి మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దుశ్శాలువాలతో మోహన్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఆదివారం కావడంతో ఆలయంలో భక్తులకు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శన భాగ్యం పొందారు. మొక్కులు ఉన్న భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తలనీలాలు అర్పించారు. ఈ కార్యక్రమంలో రామాపురం ఏపీవో సురేంద్రనాథ్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి, పోస్టు రాజు, శంకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి జ్ఞాపకాలు.. మధురస్మృతులు




వేంపల్లె, జూన్ 25, ప్రభాతవార్త :

చిన్ననాటి జ్ఞాపకాలు ఎప్పటికీ మధుస్మృతులుగా నిలిచిపోతాయని ఎంఈవో వీరారెడ్డి, రిటైర్డ్ ఎంఈవో సోమిరెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపల్ నరసింహులు శెట్టిలు పేర్కొన్నారు. వేంపల్లెలోని వాసవి జూనియర్ కళాశాలలో 1991-93 బ్యాచ్‌కు చెందిన ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థులు తలిశెట్టి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1996-97 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. సంజీవ్‌కుమార్‌గౌడ్, హరినాథ్, ధర్మారెడ్డి, వేమయ్య, శివశంకర్, మొబైల్, శ్రీను, సుబ్బారావు, చెన్నకేశవ, గురు, దర్బార్, సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరు బాలుర పాఠశాల ఆవరణలో ఒకేచోట కలుసుకుని వారి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆనాడు ఉపాధ్యాయులు తమ పట్ల చూపిన అభిమానానికి ఆ పూర్వ విద్యార్థులు నమస్కార వందనంతో ఘనంగా సత్కరించి గౌరవించారు. 30ఏళ్ల తరువాత ఈ ఆత్మీయ సమ్మేళనం చేసుకోవడం సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు అన్నారు.

# కార్పెంటర్లకు అండగా ఉంటా

సుగవాసి ప్రసాద్ బాబు



రాయచోటి, జూన్ 25ప్రభాతవార్త:

రాయచోటి నియోజకవర్గంలోని కార్పెంటర్లకు అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తానని టీటీడీ పాలక మండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్‌బాబు హామీ ఇచ్చారు. రాయచోటి పట్టణం అమీర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం కార్పెంటర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రసాద్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్‌బాబు మాట్లాడుతూ కార్పెంటర్ల ఆర్థిక స్థితిగతులు వారి కుటుంబ పోషణ తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. నూతనంగా ఏర్పాటైన కార్యవర్గానికి అధ్యక్షుడు విలాన్ బాషా, ఉపాధ్యక్షుడు మోహనాచారి, కార్యదర్శి రమణ, కార్యవర్గ సభ్యులకు ప్రసాద్‌బాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబ్జి ఇబ్రహీం, టిడిపి నాయకులు మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవి, కేసి ప్రసాద్ పాల్గొన్నారు.

# వైభవంగా అంకాలమ్మ తల్లికి బోనాలు

బోనాలు సమర్పించిన బొమ్మన సుబ్బరాయుడు

బోనాలతో విశేష సంఖ్యలో తరలివచ్చిన మహిళలు



బద్వేలు అర్బన్, జూన్ 25 ప్రభాతవార్త :

కోరిన కోర్కెలు తీర్చే గ్రామ దేవత అంకాలమ్మ తల్లికి ఆదివారం బద్వేలు మండల పరిధిలోని అప్పారాజుపేట గ్రామంలో బొమ్మన ఫౌండేషన్ అధ్యక్షులు బొమ్మన సుబ్బరాయుడు, డైరెక్టర్ విజయ్‌తో పాటు పలువురు గ్రామస్తులు బోనాలు సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. ప్రతి సంవత్సరం అంకాలమ్మకు విశేష సంఖ్యలో గ్రామస్తులతో కలిసి బోనాలు సమర్పించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. కోరిన కోర్కెలు తీర్చే గ్రామ దేవత అంకాలమ్మ తల్లికి ఆదివారం బొమ్మన సుబ్బరాయుడు కుటుంబ సమేతంగా బోనాలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో భారీ ఎత్తున గ్రామ పెద్దలు, యువతతో కలిసి పలువురు మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామ దేవత అంకాలమ్మ సన్నిధిలో బొమ్మన సుబ్బరాయుడు కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బొమ్మన ఫౌండేషన్ అధ్యక్షులు బొమ్మన సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్రామ దేవత అయిన అంకాలమ్మ తల్లికి బోనాలు సమర్పించడం వలన సకాలంలో వర్షాలు పడి పాడి పంట అభివృద్ధితో పాటు గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాబోవు సంవత్సరంలో అంకాలమ్మకు భారీగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని వారు తెలియజేశారు. కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# యువత సేవాభావంతో ముందుకు రావాలి

– డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి



బద్వేలు అర్బన్, జూన్ 25 ప్రభాతవార్త :

సమాజంలో అనేక రకాల ఒడిదుడుకులతో ఆసరా కోల్పోయి అనాధాశ్రమాలను ఆశ్రయించిన అభాగ్యులకు నేటి యువత సేవా భావం కలిగి కష్టాల్లో ఉన్నవారికి చేయూతనిచ్చే లక్ష్యంతో ముందుకు రావాలని డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి అన్నారు. ఆదివారం ఆరోగ్య భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు గంగ కాలనీలో ఉండే ఆనంద నిలయం నిరాశ్రయ వసతిగృహంలో ఉండే అనాధ వృద్ధులకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం చేపట్టి అనంతరం వారికి పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్లు వితరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆరోగ్య భారత్ ఫౌండేషన్ అధ్యక్షులు రహీం, సంస్థ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, రామసుబ్బారెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, పవన్, చాన్ బాష, శివ, శేఖర్‌తో పాటు పలువురిని అభినందించారు. అనంతరం ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి వారి ఆరోగ్యంపై తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# 30లోగా ఈకేవైసీ చేయించుకోవాలి

దువ్వూరు, జూన్ 25, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రైతులు 14వ విడత పీఎం కిసాన్ నిధుల కోసం ఈనెల 30వ తేదీ లోగా ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం 14 విడత ప్రధాన మంత్రి కిసాన్ యోజన కింద నిధులు విడుదల చేసే అవకాశం ఉందని ఆలోగా రైతులు ఆధార్, బ్యాంకు ఖాతా, పట్టాదారు పుస్తకం తదితర వాటిని ఈకేవైసీ చేయించుకోవాలని అలాగే బయోమెట్రిక్, ముఖ వర్చస్ ద్వారా ఈకేవైసీ చేయించుకోవచ్చన్నారు. రైతులకు అందుబాటులో రైతు భరోసా కేంద్రాల్లో ఉన్న వ్యవసాయ సిబ్బంది కూడా ఈకేవైసీ చేయించుకొనేందుకు అవకాశం ఉందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

# 32 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

రాయచోటి టౌన్, జూన్ 25 ప్రభాతవార్త :



అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లె గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 32 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు.ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట,రైల్వే కోడూరు,యర్రావారిపాలెం,కేవీపల్లి,కలికిరి,కలకడ,గుర్రంకొండ,పెద్దమండెం,కదిరి,పులివెందుల, చక్రాయపేట తదితర ప్రాంతాల నుండి వచ్చిన 50 మంది కంటి రోగులకు పరీక్షల నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 32 మంది కంటి రోగులకు ఆపరేషన్లు చేశారు.అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 40 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు,మందులు పంపిణీ చేశారు.అలాగే ఆపరేషన్ కోసం వచ్చిన రోగులతో పాటు వారికి సహాయంగా వచ్చిన వారికి సత్య సాయి సేవా సమితి సభ్యులు యాదాల పద్మావతి,కేపీఎల్ సంతోషి కుమారి, ఉషాకుమారిలు బ్రెడ్లు,పండ్లు,బిస్కెట్లు పంపిణీ చేశారు.అనంతరం ఆసుపత్రి చైర్మన్ ఆధ్వర్యంలో రాచవీడు లయన్స్ క్లబ్ సభ్యులు సత్యసాయి సేవా సమితి సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లయన్ చెన్నూరు అన్వర్ భాషకంటి వైద్యులు సురేష్ బాబు, మహాలక్ష్మి,భార్గవి,ఆప్మాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష లక్ష్యం

సచివాలయాల్లో 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా జారీ – వైసీపీ యువనేత దేవసాని ఆదిత్యా రెడ్డి

బద్వేలు అర్బన్, జూన్ 25 ప్రభాతవార్త :



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య లక్ష్యం అని వైఎస్సార్ సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యా రెడ్డి అన్నారు. ఆదివారం వార్త విలేకరితో వైసీపీ యువ నాయకులు ఆదిత్యా రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో కుల మతాలకు, పార్టీలకు అతీతంగా అనేక సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ఒక్క ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమైందన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇంత పెద్ద స్థాయిలో ప్రతి ఇంటిని జల్లెడపడుతూ ప్రతి సమస్యను పరిష్కరించాలనే దృక్పథంతో అడుగులు వేసిన పరిస్థితి దేశ చరిత్రలో ఎక్కడా లేదన్నారు. మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగనన్న ప్రజలకు, యువతకు మేలు చేయలనే సంకల్పంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తీసుకువచ్చి సచివాలయ వ్యవస్థ, వాలంటీరు వ్యవస్థ, గృహ సారథుల వ్యవస్థ ప్రతి ఇంటికి వెళుతుందన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి పథకాల లబ్ధిలో ఇంకా మిగిలిపోయిన వారు ఎవరైనా ఎక్కడా ఉండకూడదనే లక్ష్యంతో జల్లెడ పట్టే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఎక్కడైనా మిగిలిపోయిన వారు ఎవరైనా ఉంటే అది కుటుంబంలో విభజన చేసి వారికి రేషన్ కార్డు అందించడం లాంటి వాటికి మించి వివిధ రకాల సర్టిఫికెట్లు కూడా అక్కడికక్కడే ఇచ్చే కార్యక్రమాన్ని తీసుకువచ్చారన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి కాసేపు గడిపి సర్టిఫికెట్ల పరంగా, పథకాల పరంగా సమస్య ఉంటే దానిని జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పరిష్కరిస్తామన్నారు. మండల స్థాయిలో అధికారులు సచివాలయాలలో ఒక్క రోజు పాటు గడుపుతారని, ఏ తేదీ ఎక్కడెక్కడికి వెళుతారో ముందే ప్రకటించడం జరుగుతుందన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ప్రతి కుటుంబాన్ని అధికారులతో కూడిన బృంధాలు కలుస్తారని, ప్రజల వద్ద నుండి సమస్యలు తెలుసుకోవడం, సర్టిఫికెట్లు జారీకి అవసరమైన డాక్యుమెంట్లు పథకాల అర్హతకు సంబంధించిన పత్రాలు తీసుకుంటారన్నారు. ఒక పండుగ వాతావరణంలో గ్రామానికి సంబంధించిన సమస్యలన్నీ తీర్చే విధంగా జగనన్న సురక్ష కార్యక్రమం ప్రతి గ్రామంలో ఏ చిన్న సమస్య ఉన్నా దానిని పరిష్కరించడానికి ఆ సచివాలయ సిబ్బంది, వాలంటీరు వ్యవస్థ, మండల స్థాయి సిబ్బంది, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రతి గ్రామంలో పర్యటించి జగనన్న సురక్ష క్యాంప్‌లో దాదాపు 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. కులం, ఆదాయ, జనన ధృవీకరణ, వివాహం, ఫ్యామిలీ మెంబర్, డెత్, బియ్యం కార్డులు, కుటుంబాలు విభజన, సిసిఆర్‌సి, మ్యుటేషన్లు, ఫోన్ నెంబర్లు ఆధార్ లింకేజీ సర్టిఫికెట్లు ఇవన్నీ అందించే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ స్థాయిలోని ప్రజలు, యువకులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని వైసీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని దేవసాని ఆదిత్యా రెడ్డి కోరారు.

# మానవతా సంస్థ అధ్యక్షునిగా అబ్దుల్లా



రాజంపేట అర్బన్, జూన్ 25 ప్రభాతవార్త

మానవతా స్వచ్ఛంద సంస్థ రాజంపేటశాఖ అధ్యక్షునిగా ఎస్.అబ్దుల్లా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక సరస్వతివిద్యామందిర్‌లో పూర్వ అధ్యక్షుడు నందకిషోర్ అధ్యక్షతన రాష్ట్ర కమిటి సభ్యులు రాటాల గోపి, రామాంజనేయరెడ్డి పర్యవేక్షణలో నూతన కమిటి ఎన్నిక జరిగింది. అధ్యక్షునిగా ఎస్.అబ్దుల్లా, కార్యదర్శిగా కలికిరి సురేష్, కోశాధికారిగా మంచికంటి రవి, సభ్యులుగా యుపి రాయుడు, బొట్టా రామచంద్రయ్య, రేవూరి వెంకటేశ్, నాగరాజు, బి.వెంకటసుబ్బయ్య, కె.సూర్యనారాయణ, నీలి రవీంద్ర, మహిళా విభాగం నుండి రేఖలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విభాగం నుండి వీరారెడ్డి, వెంకటసుబ్బయ్య, తుంగా రమణారెడ్డి, పతకమూరి వెంకటరమణ, పిసిఎన్ మూర్తి, పోకల ప్రభాకర్, శ్రీనివాసులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వం, పూర్వ విద్యార్థుల సమ్మేళనం

శ్రీనివాసరాజు సహకారంతో 5 లక్షల రూపాయలతో స్టేజి నిర్మాణం



నందలూరు, జూన్ 25 ప్రభాతవార్త

చదువు నేర్పిన గురువులకు, చదువుకున్న పాఠశాలకు రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మనందరిది అని చీఫ్ అకౌంట్ అధికారిగా పదవివిరమణ పొందిన ఎల్లటూరు శ్రీనివాసరాజు అన్నారు. నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1979-80 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఎల్లటూరు శ్రీనివాసరాజు, లక్ష్మీనరసయ్య, సుగుణ, వై.రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపిటిసి చల్లా నాగేంద్ర, ఫిరోజ్‌ఖాన్‌లోడి ఆధ్వర్యంలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ గురువులైన ఎంవి కృష్ణయ్య, గానుగపెంట హనుమంతరావు, సాంబయ్య, వెంకటరెడ్డిలకు ఎల్లటూరు శ్రీనివాసరాజు పాదపూజ చేసి పట్టుశాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి నూతన వస్త్రాలను బహుకరించారు. పూర్వ విద్యార్థుల సౌజన్యంతో నందలూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో పదో తరగతి అధిక మార్కులు సాధించిన ఎస్.సంధ్య, షేక్ సోహా, పి.సాయికీర్తన్, ఒక్కొక్కరికి 5 వేల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. అలాగే ఎల్లటూరు శ్రీనివాసరాజు సొంత నిధులతో నందలూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో 5 లక్షల రూపాయలతో స్టేజిని నిర్మించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివశంకర్‌రెడ్డి, శ్రీనివాసులు, పూర్వవిద్యార్థులు గెలివి మల్లికార్జునశెట్టి, పరుచూరి శ్రీనివాసులు, హెడ్‌కానిస్టేబుల్ నరసయ్య, నాగలక్ష్మి, అమరావతి, చంద్రశేఖర్, రమణ, నారాయణ, జగదీష్, ఇంతియాజ్, పాండురంగ, శివారెడ్డి, మాజీ జడ్‌పిటిసి ఎల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, తోట శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కూటాలమ్మ తిరునాల మహోత్సవం

నందలూరు, జూన్ 25 ప్రభాతవార్త



నందలూరు మండలం చెన్నయ్యగారిపల్లె గ్రామంలో శ్రీ కూటాలమ్మ తిరునాల మహోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మన రాజంపేట యువ నాయకులు మేడా విజయశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన అమ్మవారిని గ్రామం, మండలం నియోజకవర్గాల్లో ప్రతిఒక్కరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, రైతుల పచ్చని పంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీ పాలనకు రోజులు దగ్గరపడ్డాయి

– మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్ రెడ్డి

గాలివీడు, జూన్ 25, ప్రభాతవార్త:



ప్రస్తుతం ప్రజా వ్యతిరేక పాలన అందిస్తున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ ఎమ్మెల్యే రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆదివారం నూలువీడు పంచాయతీ నక్కలవాండ్లపల్లె , పేరంపల్లె పంచాయతీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకులు అమాయక ప్రజలపై దౌర్జన్యాలు చేస్తూ భూ కబ్జాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. వైసీపీ నాయకులు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ఆదాయమే ప్రధాన మార్గంగా భావించి ఆర్థిక దోపిడీలకు పాల్పడుతున్నారని ఎద్దువా చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు .టిడిపి పాలనలో మాత్రమే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని తెలిపారు టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు 18 సంవత్సరాలు నిండిన వారికి నెలకు 1500 రూపాయలు ,మూడు గ్యాస్ సిలిండర్లు ,ఆర్టీసీ బస్సుల్లో జిల్లా పరిధిలో ఉచిత ప్రయాణం వంటి పథకాలను అమలు చేయనున్నారని తెలిపారు .కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ 15000 రూపాయలు అందించడంతోపాటు ప్రతి రైతును ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఇటీవల అనారోగ్యానికి గురైన నక్కల యోగాంజిల్ రెడ్డి ని ఆయన పరామర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ యం.పి.పి.వెంకట నారాయణ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు చిన్నపరెడ్డి ,మాజీ సింగల్ విండో ఉపాధ్యక్షుడు రెడ్డి ప్ప రెడ్డి టి డి పి నాయకులు డాక్టర్ రామచంద్రా రెడ్డి, తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణ ఆంజనేయులు ఐ టీడీపీ నాయకులు కరుణాకర్ రెడ్డి ధర్మారెడ్డి రెడ్డప్ప రెడ్డి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష ఆదరణ



పెనగలూరు, జూన్ 25 ప్రభాతవార్త

ఉచిత కంటివైద్యశిబిరానికి తండోతపండంగా కంటి రోగులు హాజరయ్యారు. మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్యశిబిరాన్ని ప్రారంభించారు. మండలంలోనేకాక పరిసర ప్రజలు విరివిగా పాల్గొన్నారు. అందులో దాదాపుగా 2200 మంది కంటి పరీక్షలకు హాజరు కాగా అందులో 165 మంది శస్త్రచికిత్సకు అర్హత సాధించారు. శ్రీవెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి, మదురై శాఖ సమక్షంలో అంధత్వ నివారణకు జిల్లాలోని నలుమూలల నుండి రోగులు హాజరయ్యారు. హాజరైన రోగులకు అల్పాహార విందుతో పాటు మధ్యాహ్నం రుచికరమైన భోజనాలు వేలమందికి ఉచితంగా అందజేశారు. అలాగే అర్హత సాధించినవారికి ఆదివారం 49 మందిని తిరుపతికి తమ సొంత వాహనంలో తీసుకెళ్లి మంగళవారం ఆపరేషన్ అనంతరం సొంత గ్రామాలకు చేర్చుతారు. అలాగే మంగళవారం 58 మంది, గురువారం మరో 58 మందిని శస్త్ర చికిత్సకు తీసుకెళ్లి కంటిఅద్దాలు, వారికి కావాల్సిన భోజన వసతులు, రానుపోను ఉచిత రవాణాతో పాటు వారికి కావాల్సిన వసతులను ఫౌండేషన్‌వారే భరిస్తారు. మండలంలో పేదవారి నుండి ధనికుల వరకు విస్తృతంగా పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. వైద్యశిబిరానికి వచ్చిన వేలాదిమంది సంతృప్తి చెందారు. కార్యక్రమంలో ముక్కా సాయివికాస్‌రెడ్డి, కంటివైద్యులు డాక్టర్ వెంకటసుధీర్, డాక్టర్ నవకాంత్, డాక్టర్ భరత్, డాక్టర్ మహేష్, చిరంజీవిరెడ్డి, ముక్కా మధుసూదన్‌రెడ్డి, రూపానందరెడ్డి దంపతులు, స్థానిక సర్పంచ్ చేపూరి చిన్నవెంగల్‌రెడ్డి, జడ్‌పిటిసి ఉదయగిరి సుబ్బరాయుడు, ఎల్‌వి మోహన్‌రెడ్డి, బాబుల్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, దశరథరామిరెడ్డి, స్థానిక సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం - కారు ఢీ

– ఒకరికి తీవ్ర గాయాలు

పోరుమామిళ్ళ రూరల్, జూన్ 25ప్రభాతవార్త:



బి.కోడూరు మండలం దంతెలపల్లి దగ్గర ఆదివారం ద్విచక్ర వాహనం, కారు ఢీకొన్నాయి. ఈ ప్రమాదలో ద్విచక్ర వాహనదారునికి తీవ్రగాయాలయ్యాయి. ద్విచక్ర వాహదారుడు నల్లవపల్లెకు చెందినవాడు. కారు వడ్డమానికి చెందిన రాజారెడ్డిదని స్థానికులు తెలియజేశారు.

# విలేకరులకు రైల్వేపాసును పునరుద్ధరింపజేయండి

రైల్వేకోడూరు రూరల్, జూన్ 25 ప్రభాతవార్త

రాష్ట్రంలోని విలేకరులకు రైల్వే సంబంధిత పాసులను పునరుద్ధరింపజేయాలని రైల్వకోడూరుకు చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్టు సుదర్శన్‌శర్మ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రముఖ జర్నలిస్టులకు ఎటువంటి రాయతీలు లేకుండా పలురకాల ఇబ్బందులను సృష్టిస్తున్నారని సుదర్శన్‌శర్మ అన్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని నిరుద్యోగులకు సంబంధించిన విలేకరుల విషయంలో సామధాన వినోదఫా కార్యక్రమాలకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ముఖ్యంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఎటువంటి ముఖ్యనాయకులకు సంబంధించిన విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందరూ ఆమోదయోగ్యంగా ఉండేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ ముఖ్యంగా నియోజకవర్గానికి చెందిన ప్రముఖులతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో ఇబ్బందులకు సునాయాసంగా పనిచేసేందుకు శ్రీకారం చుట్టినట్లు వారు తెలిపారు. భవిష్యత్తులో వచ్చేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే అని వారు పేర్కొన్నారు.

# ఫిట్‌నెస్ లేని పాఠశాల బస్సులను సీజ్ చేయాలి

కడప ఎడ్యుకేషన్, జూన్ 25, ప్రభాతవార్త:

ఫిట్‌నెస్ లేని స్కూలు బస్సులను సీజ్ చేసి చర్యలు తీసుకోవాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆర్‌ఎస్‌యూ ఆధ్వర్యంలో ఆదివారం కడప నగరంలో స్థానిక శంకరాపురం సర్కిల్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కడప జిల్లా వ్యాప్తంగా ఉన్న కొన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు రవాణా శాఖాధికారుల నబంధనలు పెడచెవిన పెట్టి ఇష్టానుసారంగా కండీషన్ లేని బస్సులు నడుపుతున్నారు. అదే విధంగా సీట్ల పరిమితికి మించి విద్యార్థులను ఎక్కువ సంఖ్యలో పాఠశాల బస్సు ఎక్కిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయలు బస్సు ఫీజుల పేరుతో వసూలు చేస్తున్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

